
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
నిజామాబాద్
జిల్లా వార్తలు
5
గురువారం 25 సెప్టెంబరు 2025





వైభవంగా పూల పండుగ



- ఎక్సైజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు
- ఆటపాటలతో ఉద్యోగుల వేడుకలు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల పూలను నాలుగు అంతరాలలో పేర్చి అందులో గౌరమ్మను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మను ఆడారు. వేడుల్లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, సీఐలు విలాస్, స్వప్న, వెంకటేశ్, ఎస్సైలు మల్లేష్, సుశ్మిత, సింధు, ఎక్సైజ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, చంద్రమోహన్, ఓఎస్ రహమాన్, మహిళు పాల్గొన్నారు

చంద్రఘంటా అవతారంలో బాసర సరస్వతీ


చంద్రఘంటా అలంకరణలో అమ్మవారు

బాసర, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం మూడో రోజు బాసర సరస్వతీ అమ్మవారు చంద్రఘంటా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

- ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- జిల్లాలో లక్షా 76వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరిసాగు
- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల ద్వారా త్వరలో సేకరించే ధాన్యం ప్రక్రియ సజావుగా చేపట్టాలని, రైతులను నష్టపరిచే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని అక్రమాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు తప్పవని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి హెచ్చరించారు. 2025-26 వానాకాలం సీజన్ వరి ధాన్యం సేకరణకు సంబంధించి కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి బుధవారం సంబంధిత శాఖ అధికారులతో ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్టోబర్ నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో ముందుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో లక్షా 76వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరిసాగు చేశారని సుమారు 12.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికి అందుతుందని అంచనా వేశామన్నారు. ఇందులో సన్నరకం ధాన్యం అత్యధికంగా 11లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందన్నారు. రైతులు తమ సొంత అవసరాల కోసం, ఇతర ప్రైవేటు వ్యాపారులకు విక్రయాలు జరిపే ధాన్యాన్ని మినహాయిస్తే ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు సుమారు 9లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యాన్ని తరలించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నామని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో 663 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించామన్నారు. కొనుగోలు కేంద్రాలలో వరి ఏగ్రేడ్ రకానికి క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ఈసారి జిల్లాలో ప్రయోగాత్మకంగా మోడల్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్‌డీవో సాయాగౌడ్, డీఎస్‌వో అర్వింద్‌రెడ్డి, సివిల్ సప్లై డీఎం శ్రీకాంత్‌రెడ్డి, డీసీవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, మార్కెటింగ్ శాఖ అధికారి గంగుబాయి, రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు, రైస్‌మిల్లర్ సంఘం ప్రతినిధులు, సహకార సంఘాల సీఈవోలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ 8



శభాష్.. పోలీస్!

ఒకే రోజు రెండు విజయాలు..

- నిజామాబాద్ పోలీసుల చాకచక్యం.. సమయస్ఫూర్తి
- పన్ను చెల్లించని బంగారం బహిర్గతం
- పెట్టుబడిదారులను మోసగాళ్ల నుంచి రక్షించిన వైనం
- కటకటాల్లో బంగారం స్మగ్లింగ్, నకిలీ డిపాజిట్ల ముఠా
- రూ.8.50 కోట్ల ఆర్థిక మోసం బట్టబయలు
- బ్లాక్ మార్కెట్ బంగారం కూడా పట్టివేత

నిజామాబాద్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ పోలీసులు అక్రమాలకు తావు లేకుండా నిఘా మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి ఆర్మూర్‌కు తరలిస్తున్న బంగారం ముఠాను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం, మొత్తం ఒక కిలో బంగారం జీఎస్టీ చెల్లించకుండా బ్లాక్ మార్కెట్‌లో తరలిస్తున్నట్లు తేలింది. ఈ బంగారం విలువ సుమారు అర కోటి రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. పట్టుబడిన వారిపై సంబంధిత చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఇది ఒక ముఖ్యమైన చర్యగా భావిస్తున్నారు.

నకిలీ డిపాజిట్ ముఠాపై దాడులు

మరోవైపు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నకిలీ డిపాజిట్ ముఠాపై దాడి చేశారు. ఫిక్స్ డిపాజిట్ల పేరుతో అనుమతి లేని కంపెనీల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఈ ముఠా దేశవ్యాప్తంగా రూ.8.50కోట్ల సేకరించినట్లు తేలింది. పెట్టుబడి దారుల విశ్వాసాన్ని దోపిడీగా మార్చిన ఈ ముఠా అనేక కుటుంబాలను మోసం చేసింది. నిజామాబాద్ పోలీసుల సమయస్ఫూర్తి చర్యతో ఈ మోసగాళ్లపై పెద్ద ఎత్తున ఆధారాలు లభించాయి. దీంతో పెట్టుబడి దారులకు కొంత భరోసా కలిగే అవకాశం ఉంది.

బంగారం కేసులో లోతైన విచారణ

బంగారం కేసులో పోలీసులు ఇప్పటికే బంగారం మూలాలు, కొనుగోలుదారులు, రవాణా నెట్వర్క్‌పై విచారణ ప్రారంభించారు. ఎవరెవరు ఇందులో పాలు పంచుకున్నారో తెలుసుకోవడానికి ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. బంగారం రవాణా మార్గాలు, వాడిన వాహనాలు, సంబంధిత వ్యక్తులపై పోలీసులు దృష్టి సారించారు. అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి పన్నుల రూపంలో భారీ నష్టం కలుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఈ కేసు ఇతర రాష్ట్రాల వరకు విస్తరించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

మిగతా 8వ పేజీలో...

కిలో బంగారం పట్టివేత

- నాందేడ్ నుంచి ఆర్మూర్‌కు తరలింపు
- పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన బంగారం
- జీఎస్టీ చెల్లించకుండా బంగారం రవాణా
- పోలీసుల అదుపులో ఆర్మూర్ వ్యాపారి

నిజామాబాద్, సెప్టెంబర్ 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జీఎస్టీ చెల్లించకుండా అక్రమంగా తరలిస్తున్న కిలో బంగారాన్ని నిజామాబాద్ పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి ఆర్మూర్‌కు తరలిస్తున్న కిలో బంగారాన్ని బుధవారం తెల్లవారుజామున నిజామాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ వద్ద ఏసీపీ స్పెషల్ టీమ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఆర్మూర్‌కు చెందిన సూర్యవంశ్ సంబాజి బంగారంతో పట్టుబడ్డాడు. ఆర్మూర్‌లో బంగారం వ్యాపారం నిర్వహిస్తున్న సూర్యవంశ్ సంబాజి ప్రభుత్వానికి జీఎస్టీని చెల్లించకుండా మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ మీదుగా బంగారాన్ని తరలిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు మూడో టౌన్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే కేసు నమోదు చేయకపోయినప్పటికీ జీఎస్టీ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ కోటి 15లక్షల రూపాయల వరకు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.


వివరాలు వెల్లడిస్తున్న సీసీఎస్ ఏసీపీ

ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో భారీ మోసం

- రూ.8.50 కోట్లు వసూలు చేసిన ఇద్దరి అరెస్టు

సుభాష్‌నగర్: అనుమతులు లేని కంపెనీల పేరుతో అమాయక ప్రజల నుంచి ఫిక్స్ డిపాజిట్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న జిల్లాకు చెందిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీసీఎస్ ఏసీపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2022లో శ్రేమ్ ఎవర్‌గ్రీన్ కంపెనీ పేరుతో నగరంలోని హష్మికాలనీకి చెందిన మోయిజ్‌ఖాన్ సంస్థను కొంత మంది మిత్రులతో కలిసి ఏర్పాటు చేసి అత్యధికంగా వడ్డీ ఇప్పిస్తానంటూ భారీ మొత్తంలో డిపాజిట్లను స్వీకరించారు. వీరి చేతిలో మోసపోయిన ఇందల్వాయికి చెందిన ఉపాధ్యాయుడు హకీం ఇందల్వాయి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా 2022 నుంచి ఇప్పటి వరకు సుమారు 125 మంది నుంచి డిపాజిట్లు స్వీకరించినట్లు ఏసీపీ తెలిపారు. దేశవ్యాప్తంగా 8.50 కోట్ల రూపాయలను వసూలు చేశారు. దేశంలోని ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి డబ్బులను సేకరించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లమని యాప్‌లను డెవలప్ చేస్తామని నమ్మించి మోసాలకు పాల్పడడే కాకుండా ఆర్థిక మోసాలకు పాల్పడిన నేరస్థులకు సంబంధించిన రూపాయలను డాలర్ల రూపంలో మార్చినట్లు గుర్తించారు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో తమ సంస్థ బ్రాంచీలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. అమాయక ప్రజలను డిపాజిట్ల పేరుతో చీటింగ్ చేసిన నగరానికి చెందిన మోయిజ్‌ఖాన్, వాజిద్ హుస్సేన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి తెలిపారు. కాగా, నిజామాబాద్ సీసీఎస్ పోలీసులను సీపీ సాయిచైతన్య అభినందించారు. ఈ సమావేశంలో సీసీఎస్ సీఐ సురేష్, సీఐ రవీందర్, సిబ్బంది ఉన్నారు.

యంచ గోదావరికి పోటెత్తిన వరద



● బ్రిడ్జిని అనుకుని ప్రవహిస్తున్న గోదావరి



గోదావరి పరవళ్లు

- శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 2.54 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 40 వరద గేట్ల ద్వారా గోదావరిలోకి నీటి విడుదల
- రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమానికి వరద తాకిడి
- నవీపేట మండలంలో మునిగిన పంటలు

మెండోర/ నవీపేట/ రెంజల్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోందని, ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతుందని ప్రాజెక్టు ఎస్‌ఈ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా బంగాళా ఖాతంలో అల్పపీడనం కారణంగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతం మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద చేరుతుండటంతో ప్రాజెక్టు 40 వరదా గేట్లను ఎత్తి గోదావరిలోకి 3 లక్షల 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మహారాష్ట్ర నుంచి భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉండటంతో ప్రాజెక్టు అధికారులు నీటి నిల్వను తగ్గిస్తున్నారు. ప్రాజెక్టు నుడి వరద కాలువ ద్వారా 6200 క్యూసెక్కుల, కాకతీయ కాలువ ద్వారా 5500 క్యూసెక్కుల , ఎస్కేప్ గేట్ల ద్వారా 2500 క్యూసెక్కుల, సరస్వతి కాలువ ద్వారా 400 క్యూసెక్కుల, లక్ష్మీ కాలువ ద్వారా 100 క్యూసెక్కుల, అలీసాగర్ 180 క్యూసెక్కుల, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టు నుంచి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటి మట్టం 1084 అడుగుల 58 టీఎంసీల నీటి నిల్వ ఉందని ప్రాజెక్టు ఎస్‌ఈ తెలిపారు.

యంచ గోదావరిలో భారీ నీటి ప్రవాహం..

నవీపేట మండలంలోని యంచ గోదావరిలో భారీ నీటి ప్రవాహం పెరిగింది. ఎగువ ఉన్న మహారాష్ట్రలో భారీ వర్షాలు కురియడంతో గోదావరి నదికి వరద పోటెత్తింది. యంచలో వరద నీటితో పలు చోట్ల పంటలు నీట మునిగాయి. గోదావరి వరదతో స్థానికంగా ఉన్న వైకుంఠ ధామం నీట మునిగింది. యంచ నుంచి అల్లాపూర్ వెళ్లే రహదారి వరకు గోదావరి వరద రావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ

రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమానికి వరద ఉధృతి అధికం కావడంతో పాటు బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించి పుష్కర ఘాట్‌లు పూర్తిగా మునిగాయి. దీంతో పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. బుధవారం తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌తో కలిసి గోదావరిని పరిశీలించారు. మహారాష్ట్ర నుంచి భారీ వరద రావడంతో కందకుర్తి చుట్టు ఉన్న ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. మహారాష్ట్రకు రాకపోకలు నిలిచిపోయాయి.


గోదావరిని పరిశీలిస్తున్న ఏసీపీ, తహసీల్దార్

తొమ్మిదేళ్లుగా జీఎస్టీ పేరుతో మోసం

- దేశ ప్రజలపై కేంద్రం లక్షల కోట్ల భారం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



నిజామాబాద్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో తొమ్మిదేళ్లుగా ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో లేని జీఎస్టీని కొత్తగా అమల్లోకి తీసుకొచ్చి దేశ ప్రజలపై లక్షల కోట్లు భారం వేసింది బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదియేనని అన్నారు. ఈ సంవత్సరం జీఎస్టీ పేరిట ప్రజల నుంచి అక్రమంగా దోచిన 22లక్షల కోట్ల నుంచి కేవలం 2లక్షల కోట్లు జీఎస్టీ తగ్గించి ప్రజలకు ఏదో చేశాడని బీజేపీ నాయకులు పోజులు కొడుతున్నారని అన్నారు. తొమ్మిదేళ్లలో జీఎస్టీ పేరిట బలవంతంగా వంద లక్షల కోట్లు దోచి ప్రస్తుతం కొంతమేర జీఎస్టీని తగ్గించి ప్రజలకు మోదీ దసరా కానుక ఇచ్చాడంటూ బీజేపీ మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. నిజామాబాద్ ఎంపీ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రతి వ్యక్తికి నెలకు 5వేల రూపాయలు మిగిల్చామంటున్నాడని గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా జీఎస్టీ పేరుమీద ధరలు పెంచి తెలంగాణలోని ప్రతి వ్యక్తి నుంచి నెలకు 5వేల చొప్పున మొత్తం 5లక్షల 40వేల రూపాయలు బీజేపీ కేంద్ర ప్రభుత్వం దోచుకున్నది ఒప్పుకున్నట్లేకదా అని అన్నారు. బీజేపీ ఎంపీ అర్వింద్ దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరో ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రతి కుటుంబానికి 15వేలు మిగిల్చామని చెబుతున్నారని గడిచిన తొమ్మిదేళ్లగా ప్రతీ కుటుంబం నుంచి 15వేల రూపాయలు చొప్పున దోచుకున్నట్లేనని ప్రశ్నించారు.

భాష రాకున్నా భావాలతోనే సంభాషణ 7
- సైగలతో భావాలను వ్యక్తపరచడం గొప్ప విషయం
- బధిరుల సంఘ భవనానికి కృషి
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


గోదాంలోని ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

జిల్లాకు 2,985 మెట్రిక్ టన్నుల యూరియా

- రైతులు మోతాదుకు మించి యూరియా వినియోగించొద్దు
- నానో యూరియా వాడడం అలవాటు చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయాధికారి గోవింద్

వేల్పూర్, సెప్టెంబరు, 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇప్పటి వరకు 2985.03 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని జిల్లా వ్యవసాయాధికారి మేకల గోవింద్ అన్నారు. బుధవారం వేల్పూర్, అంక్సాపూర్ సొసైటీల పరిధిలోని ఎరువుల గోదాంలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మోతాదుకు మించి యూరియా వాడకూడదని దాని వల్ల వాతావరణం కలుషితం కావడమే కాకుండా పంటపై పురుగుల తాకిడి ఎక్కువవుతుందన్నారు. అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయ డం వల్ల యూరియా కృత్రిమ ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. సంప్రదాయ యూరియాకు బదులుగా నానో యూరియా వాడడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శృతి, సొసైటీ సెక్రటరీలు కృష్ణ, మోహన్, సెల్స్‌మెన్‌లు సతీష్, సుభాష్ పాల్గొన్నారు.

పాటలు పాడుతూ బతుకమ్మ ఆడటం ఆనందం



సంవత్సరంలో ఎన్ని పండుగలు వచ్చిన మహిళలకు బతుకమ్మ వచ్చిందంటే పండుగే పండుగ ఉంటుంది. తొమ్మిది రోజుల పాటు పూలను సేకరించి బతుకమ్మను తయారు చేయాలని బతుకమ్మను ఆడాలని ఉంటుంది. ఇరుగు పొరుగు వారితో పాటలు పాడుతూ బతుకమ్మ ఆడటం ఆనందాన్ని ఇస్తుంది. చిన్నప్పటి నుంచి మా ఊరిలో ఎక్కడ బతుకమ్మ ఆడినా అక్కడికి వెళ్లి ఆడటం తొమ్మిది రోజుల పాటు పూజించడం ప్రత్యేకంగా భావించేదాన్ని.

-సుశ్మిత, ఎక్సైజ్ ఎస్సై

తొమ్మిది రోజులు మహిళలు పూజించే వేడుక



తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మను తొమ్మిది రోజుల పాటు మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. అడవిలో దొరికే తంగేడు పువ్వు, గునక పువ్వులు వంటి వాటితో బతుకమ్మను తయారు చేసి అందులో గౌరీ దేవతను పూజించడం స్త్రీతత్వ శక్తిని తెలియజేస్తుంది. నాటి కాలం నుంచి ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ. పూలు, చెట్లను ఆరాధించడం సంస్కృతిలో ముఖ్యంగా భావిస్తారు.

-వనపర్తి భవ్య వెంకట నారాయణ

బతుకమ్మ ఆడబిడ్డల పండుగ



పండుగలు ఎన్ని వచ్చిన బతుకమ్మ వచ్చిందంటే ఆడబిడ్డలు చేసే సందడి వేరు. పూలు కోసుకురావడం నుంచి బతుకమ్మ పేర్చడం వరకు పోటీ పడేవాళ్లం. ఇది ఆడబిడ్డలు చేసుకునే అందమైన పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం ప్రతిబింబించేలా బతుకమ్మ పండుగను జరుపుకుంటాం. మమెట్టిం టిలో, పుట్టింటిలో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ.

- ఎస్సై కళ్యాణి, ధర్పల్లి



క్రైం సమాచారం

నందిపేటలో దొంగలు హల్‌చల్

» ఆరు షాపుల్లో చోరీ » నగదు, బైక్, పప్పు అపహరణ

నందిపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు హల్‌చల్ చేశారు. ఏకంగా ఆరు షాపుల్లో చోరీకి పాల్పడ్డారు. అందులో ఒక గుడిసె ఉండగా మిగతా ఐదు షాపులురేకుల షెడ్డులో నడుస్తున్నాయి. గుర్తు తెలియని దొంగలో ఒకరు ముఖానికి మాస్కు ధరించి చోరీకి పాల్పడ్డారు. శ్రీలక్ష్మి నర్సింహా ఆటో మొబైల్ నుంచి రూ.4వేల నగదు, ప్రక్కనే ఉన్న బాబా టైల్స్ నుంచి రూ.3 నుంచి 4వందల నగదు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఒక హోటల్ నుంచి టిఫిన్‌కు సంబంధించిన పప్పును తీసుకెళ్లారు. అంతే కాకుండా బెల్లం చాయ్, శ్రీదుర్గా ఆర్డర్ మెస్, బుజ్జీ హోటల్‌లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. అంతే కాకుండా వివేకానంద చౌరస్తాలో ఉన్న ఒక హార్వేస్టర్ రిపేర్ షాపు నుంచి ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లారు. ఒక షాపులో చోరీకి పాల్పడ్డప్పుడు ఒక దొంగ కదలికలు అక్కడ ఉన్న సీసీపుటేజీలో రికార్డు అయినాయి. అయినప్పటికి అతను మాస్క్ ధరించడం వలన ముఖం ఏర్పడడం లేదు. చిల్లర దొంగలు అయి ఉంటారని బాధితులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

పండుగల వేళ.. పారా హుషార్

» బంగారం, నగదును బ్యాంక్ లాకర్‌లలో దాచుకోవాలి:సీఐ



సీఐ వెంకటనారాయణ

బోధన్,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): పండుగలు, సెలవులు వచ్చాయంటే చాలు చాలా మంది విహార, ఆధ్యాత్మిక యాత్రాలు, బంధువుల ఇళ్లకు వెళ్లేందుకు ప్రణాళిక వేసుకుంటారు. కాని ఇంటికి అవసరమైన రక్షణ గురించి మరిచి పోతారు. సాధారణ రోజులతో పోల్చితే దసరా, వేసవి సెలవుల్లో ఏడాదిలో జరిగే వాటి కంటే 20శాతం అధికంగా దొంగతనాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పండుగల సమయంలో ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ బుధవారం పలు సూచనలు చేశారు. ఇంటి ఆవరణలో, కాలనీల్లో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఖాళీ సంచులు, పూల మొక్కలు, ప్లాస్టిక్ వస్తువులు విక్రయించే వారిపై నిఘా పెట్టాలన్నారు. రాత్రిపూట అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించాలన్నారు. తాళం వేసి వెళ్లాల్సి వస్తే ఇరుగు, పొరుగు వారికి చెప్పాలి. విలువైన వస్తువులు, బంగారం, వెండి, నగదు వంటి వాటిని ఇంట్లో ఉంచి బయటకు వెళ్లకూడదు. వాటిని బ్యాంకు లాకర్‌లో పెట్టుకోవాలి. కాలనీవారు బస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారంఇవ్వాలి.ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు.

కంజర్‌లో వ్యక్తి ఆత్మహత్య

మోపాల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంజర్ గ్రామానికి చెందిన అంగలి రామ్మోహన్‌రెడ్డి (45)ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుశ్మిత తెలిపారు. ఈనెల 22న మోహన్‌రెడ్డి వ్యక్తిగత కారణాలతో పురుగుల మందుతాగి ఆత్మహత్యకుపాల్పడగా గమనించిన కూతురు వెంటనే తండ్రిని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూమోహన్‌రెడ్డి బుధవారం మృతి చెందాడు.కుటుం బ సభ్యులఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిదర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డిటౌన్,సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):తమను బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పప్పులశ్రీకాంత్ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మూడురోజుల క్రితం ప్రవీణ్ అనే వ్యక్తి నువ్వులను కొనుగోలు చేశాడని తెలిపాడు. ఆనువ్వులు తీసేవికావని పూజకి సంబంధించినవని తెలిపారు.అతనికి ఆవస్తువు నచ్చక మమ్మల్నీ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని రూ.10 వేల విలువగల వస్తువులు ఇవ్వాలని హెచ్చరిస్తున్నాడని దీనికి సంబంధించిన సీసీకెమెరా వీడియో మావద్ద ఉందని తెలిపారు. తమను సదరు వ్యక్తి నుంచి రక్షణ కల్పించాలని వ్యాపారం సజావుగా సాగేలా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

బిచ్కుందలో ఒకరి బైండోవర్

బిచ్కుంద, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): బిచ్కుంద మండలంలోని పత్లాపూర్ గ్రామశివారులో గల36దాబా యాజమాని అయిన బలిజ గంగా దర్‌ను బిచ్కుంద తహసీల్దార్ ముందు ఎస్సై బైండోవర్ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..జూన్ 26నఎటువంటి పర్మిషన్ లేకుండా మద్యం అమ్మకాలు,సిట్టింగ్ వంటి కార్యకలపాలు చేయడంతో కేసు నమోదు చేసి రూ.50వేలకు ఒక సంవత్సరానికి బైండోవర్ చేసినట్లు తెలిపారు. అయిన ఈనెల 22న మరలా తన దాబాలో మద్యం సిట్టింగ్ అనుమతించడంతో మరోమారు రూ.50 వేల జరిమానా విధించి తహసీల్ధార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

మల్లారంలో పట్టపగలు చోరీ

● బంగారు, వెండి, నగదు అపహరణ

వర్ని,సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): వర్ని మండలం మల్లారం గ్రామంలో బుధవా రం పట్టపగలు దొంగతనం జరిగినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. గ్రామానికి చెం దిన జంపాల అనిల్ కుమార్ అనే వ్యక్తి ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగల గొట్టి ఇం ట్లోకి ప్రవేశించినట్లు ఎస్సై తెలిపారు. ఇం ట్లో గల బీరువాను ధ్వంసం చేసి బీరువా లో గల ఒకతులం బంగారు బ్రాస్లేట్, రెండు బంగారు ఉంగరాలు, నాలుగు గ్రాముల బంగారు ముక్కలు, నాలుగు వెండి గిన్నెలు, ఒక వెండి పళ్లెం, ఒక వెండి గిన్నె, పళ్లెం, ఒక వెండి గ్లాసు, రెండు కుంకుమ భరణీలు, పదితులాల వెండి, రూ.49,500 నగదును అపహరించి నట్లు ఎస్సై వెల్లడించారు. బాధితుడు అనిల్ కుమార్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

బోధన్ డిపో ఆధ్వర్యంలో దసరా పండుగ లక్కీడ్రా

బోధన్,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బోధన్ డిపో ఆధ్వర్యంలో దసరా పండుగ శుభ సందర్భంగా ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రా స్కీమ్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని ఆర్టీసీ డిపో మేనేజర్ డీ.విశ్వనాథ్ తెలిపారు. ఈనెల 27వ తేది నుంచి అక్టోబరు 6వ తేది వరకు బోధన్ బస్సు డిపో పరిధిలోని సెమి డీలక్స్ డీలక్స్ సూపర్ లగ్జరీ, నాన్ ఏసీ, అన్ని ఏసీ సర్వీస్‌లలో ప్రయాణించిన ప్రయాణికులు ఈలక్కీ డ్రాకు అర్హులని తెలిపారు. ప్రయాణికులు తమబస్‌టిక్కెట్ల వెనుక పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ వివరాలు రాసి ఆ టిక్కెట్లను బస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన లక్కీ డ్రాబాక్స్‌లో వేయాల్సి ఉంటుందన్నారు. సేకరించిన అన్ని టిక్కెట్లతో అక్టోబర్ 8వ తేదిన మధ్యాహ్నం 4గంటలకు జిల్లా కేంద్రంలోని రీజినల్ కార్యాలయంలో లక్కీ డ్రా తీయబడుతుందన్నారు. ముగ్గురు విజేతలకు ఎంపిక చేయబడుతుందన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి 25వేలు, రెండోబహుమతి 15వేలు, మూడోబహుమతి రూ.10 వేల అందజేయబడతాయన్నారు. బోధన్ డిపో నుంచి దసరా పండుగను పురస్కరించుకుని రోజు వారి సర్వీస్‌లు కాకుండా అదనంగా 58 స్పెషల్ బస్సులు నడుపబడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా వీటి యందు 50 శాతం అదనపు చార్జీలు విధించబడతాయన్నారు.స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఇట్టి చార్జీలు వసూలు చేస్తారన్నారు. ప్రయాణికులు లక్కీ డ్రా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ విశ్వనాథ్ కోరారు.



రోగులను పరీక్షిస్తున్న ఎస్ఎన్ఎస్‌పీఏ జిల్లా ప్రోగ్రామ్ అధికారి



కల్లెడలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమానికి తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



కమ్మర్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు కిట్‌ను అందజేస్తున్న అధికారి

స్వస్తి నారీ స్వశక్తి పరివార్ అభియాన్

రెంజల్,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉచిత మల్టీ వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. స్వస్తి నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య మహిళ శక్తి కుటుంబం కార్యక్రమంలో భాగంగా రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎస్ఎన్ఎస్‌పీఏ జిల్లా ప్రోగ్రామ్ అధికారి రాజాగౌడ్ సందర్శించి రోగులను పరీక్షించారు. మలేరియా, ఫైలేరియా, క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. టీబీ వ్యాధిగ్రస్థులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ప్రజలు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. వైద్యులు శ్రీకాంత్, ప్రవీణ్, షాహిస్తా ఫిర్దోస్, వినయ్ కుమార్, ప్రమోదిత ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపె రవీందర్, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్ రావు, టీబీ సూపర్‌వైజర్ విశాల్, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, మోహిజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్లెడిలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కల్లెడి వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 91 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు సంబంధించిన సమస్యలు పరీక్షించి తగిన మందులు అందజేశారు.ఈకార్యక్రమంలో స్పెషలిస్టు డాక్టర్ సందీప్‌రెడ్డి, అక్టోమెట్రిక్ట్ వైద్య సేవలు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యా ఆరోగ్యాధికారి డాక్టర్ రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశావర్కులు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:వైద్య సిబ్బందిప్రజలకు ఎల్లవేలల్లో అందుబాటులో ఉంటూ.. మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మెప్పు పొందాలని మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని కమ్మర్‌పల్లి, చౌట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిల్లో బుధవారం స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించగా ఆయన పర్యవేక్షించారు. కాగా కమ్మర్‌పల్లి వైద్యశిబిరాన్ని దంత వైద్య నిపుణులు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగారాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రోగులకు కిట్లను, మందులను అందజేశారు.ఈకార్యక్రమంలో హెచ్ఏవో సత్యనారా యణ, సూపర్ వైజర్లుఏఎన్ఎంలు,నర్సులు,ఆశావర్కర్లువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలి

ఆర్మూర్,సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి):పిల్లలకు ఇంట్లో తయారు చేసిన పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్నిఅందజేయాలని సీడీపీవో భార్గవి అన్నారు.ఆర్మూర్‌మున్సిపల్ పరిధిమామిడిపల్లిలో అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం పోషన్‌మహాకార్యక్రమంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.ఐదేళ్లలోపు పిల్లలు వయస్సుకు తగ్గ బరువు, ఎత్తుకు తగిన బరువు ఉండాలని ప్రతీ నెల అంగన్‌వాడి కేంద్రాలలో పిల్లల బరువును చూడాలన్నారు.అనంతరం అంగన్‌వాడీలు కూరగాయాలు, పూలతో బతుకమ్మను తయారు చేసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు జగదాంబ, తార, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

రామన్నపేట్‌లో సత్యశోధక్ దినోత్సవం

వేల్పూర్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సత్యశోధక్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి సావిత్రమ్మ ఆదర్శ దంపతులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ ప్రధాన కార్యదర్శి జాంబవచామర్, ఉపాధ్యక్షుడు దిలీప్, అవినాష్, ప్రధాన సలహాదారులు మురళి, సుజీత్, బీసీ సంఘం నాయకుడు దేవిప్రసాద్, ఏవైఎస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

మోర్తాడ్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): మోర్తాడ్‌లోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్‌డీఎఫ్ పథకం కింద రూ. 8లక్షల 50వేలు నిధులతో సీసీ బెడ్ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు పూజలు చేసి పనులు ప్రారంభించారు. బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్, గోన్‌గొప్పుల మోహన్, జైడి పెద్ద గంగారాం, రాజ్‌కుమార్, రఘు పాల్గొన్నారు.

నీటి ట్యాంక్‌ను తొలగించాలి

భీమ్‌గల్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డులో వృధాగా ఉన్న నీటిట్యాంకును తొలగించాలని కమిషనర్ గోపు గంగాధర్‌కు మాజీ ఎంపీటీసీ బొదిరే గంగారాం బుధవారం వినతి పత్రం అందజేశారు. గత14 సంవత్సరాల క్రితం నిర్మించిన పదివేల లీటర్ల నీటి ట్యాంకు తన ఇంటిని అనుకోని ఉందని, ప్రస్తుతం అట్టి ట్యాంకు రోడ్డులెవెల్ వచ్చిరాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నా యని పైగా ఆరు సంవత్సరాల నుంచి వృథాగా పడి ఉందని కనుక దీని నివెంటనే తొలగించి తమకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

విద్యార్థుల శ్రమదానం

రుద్రూరు,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): జాతీయ ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం వ్యవసాయ పరిశోధన కేంద్రం ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్‌లో భాగంగా రుద్రూర్ బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. దీంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ నూతన భవనానికి భూమిపూజ

ముప్కాల్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామంలో గ్రామ పంచాయితీ నూతన భవనానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలు మంజూరు చేసిందని పంచాయితీ కార్యదర్శి గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన

నవీపేట,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బుధవారం తమ నిరసన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా తమకు వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కోటగిరిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కోటగిరి,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మను అందంగా తయారు చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా, అధ్యాపకులు ప్రమోద్, దత్తాత్రి, రిజ్వానా, రవీందర్, బాబా, రాము, శోభ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

కల్లెడిలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ఆలూర్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలం కల్లెడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే గ్రామ అధికారులకు తెలియజేయాలని సూచించారు. సెక్రటరీ శేఖర్‌కు ఫోటోలు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి లబ్దిదారులకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ శేఖర్, కాంగ్రెస్ నాయకులు మహేష్, ఎన్. శ్రీనివాస్, శివ, రమేష్ పాల్గొన్నారు.

వడ్యాట్‌లో దుర్గాదేవి వద్ద అన్నదానం

మోర్తాడ్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్యాట్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత దుర్గాదేవి వద్ద ఉదయం నుంచి మహిళలు భారీ ఎత్తున పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన ప్రసాద కార్యక్రమంలో దుర్గాదేవి కమిటి సభ్యులు, గ్రామ దేవదాయ శాఖ, యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ముప్కాల్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు కే. స్నేహారెడ్డి, పి. సహస్ర, కే. మన్వితలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కర్తన్ తెలిపారు. ఈ నెల 17 నుంచి 23 వరకు ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వీరిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి 28 వరకు ముప్కాల్‌లోని భూదేవి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో జిల్లా జట్టునుంచి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. పీఈటీ గణేష్ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

మండలస్థాయి అధికారులతో సమీక్షాసమావేశం

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి):మండలంలోనికొనసాగుతు న్న వివిధ అబివృద్ధి పనులు రాబోవురోజుల్లో చేట్టాల్సిన సంక్షేమ పథకాలు తదితర అంశాలపై బుధవారం మండల ఎంపీడీవో రాజాశ్రీనివాస్ వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో మంజూరై నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతి, పీఎంఏవైజీ సర్వే, ఫిట్టింగ్, ప్లాంటింగ్, గ్రామీణ ఉపాధి హమీపథకం మెటీరియల్ పనులు, గురువారం మండలంలోని గ్రామాలలో చేపట్టవలసిన శ్రమదానం, స్వచ్ఛతాహిసేవా కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలు సన్నద్ధ,తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఏపీవో విద్యానంద్,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,కార్యదర్శులు, ఈజీఎస్‌టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను త్వరగా మొదలు పెట్టాలి

బోధన్,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): వరి కొనుగోలు కేంద్రాలను త్వరగా మొదలు పెట్టాలని పెంటాకలాన్ సహకార సంఘం మహజన సభలో రైతులు తీర్మానించారు. బుధవారం బోధన్ మండలంలోని పెంటాకలాన్ సహకార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు దొనకంటి రాజారెడ్డి అధ్యక్షతన మహజన సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి షేక్ బాబా, ఉపాధ్యక్షుడు శివకుమార్, సొసైటీ సభ్యులు దమ్మయ్య, రాము, సార్గం పోతారెడ్డి, భూమారెడ్డి, బోయి లస్మవ్వ, కొండపల్లి గంగాధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్ కుమార్, పెంటాకలాన్ మాజీ సర్పంచ్ రమణ, మాజీఎంపీటీసీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి పని చేయాలి

మోస్రా,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి):మండలకేంద్రంలోని మోటాడిరెడ్డి కళ్యాణ మండపంలో చందూర్, మోస్రా మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సురేష్ బాబా, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ అంబర్ సింగ్, చందూర్ మండల అధ్యక్షుడు పోతరాజు శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హరి నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి

ధర్పల్లి, మండలంలోని వనజీపేట గ్రామంలో బుధవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ఢీకొని ఉన్నజీపేట గ్రామానికి చెందిన మిద్దెల రాజమల్లు ఏజ్ 42 మృతి చెందాడు ఆర్మూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉన్నజీపేట్ గ్రామ శివారులో గల కార్నర్ తాండ వద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టింది బైక్ నడుపుతున్న రాజమల్లు బస్సు చక్రాల కింద పడి మృతి చెందాడు,మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్థులు బైఠాయించారు ధర్పల్లి సిఐ బిక్షపతి ఎస్సై కళ్యాణి సిరికొండ ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

మహిళలందరికి బతుకమ్మ చీరలు ఇవ్వాలి



మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వాలని కోరుతున్న నాయకులు

భీమ్‌గల్‌రూరల్,సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళా సంఘాల సభ్యులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భోజాగౌడ్, జిల్లా యూత్ మాజీ అధ్యక్షుడు వాకా మహేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ చీరలు మహిళా సంఘాల సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళలకు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు, వితంతులకు బతుకమ్మ చీరలు ఇవ్వాలన్నారు.

డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఇళ్ల కేటాయింపు



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

ఆర్మూర్,సెప్టెంబరు, 24 (ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మండల పరిషత్ కార్యా లయ ఆవరణలోని రైతు వేదికలో బుధవారంఅంకాపూర్ గ్రామ లబ్దిదా రులకు డబుల్ బెడ్ రూంలఇళ్లకేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. గతంలోనే 92 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. వీరికి లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఎంపిక చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు పొందిన లబ్దిదారులకు త్వరలోనే ప్రొసీడింగ్ కాపీని అందజేస్తామని సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, డిప్యూటి తహసీల్దార్ సుజాత, అధికారులు పాల్గొన్నారు.

దేగాంలో ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

ఆలూర్:దేగాంలో స్థానిక శాసన సభ్యుడు పైడి రాకేష్‌రెడ్డి సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల మంజూ రు పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కుడు బండారి అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహ కారంతో నిర్మిస్తున్న గృహాలను ఇప్పటి వరకు ఆర్మూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సహకారంతో 4వేల గృహాలను పేద ప్రజలకు అంద జేశారని తెలిపారు.ఈకార్యక్రమంలో జీపీకార్యదర్శి నవీన్, చింటు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భాస్కర్‌కు జిల్లా ఉత్తమ ఆదర్శ రైతు అవార్డు



అవార్డుతో రైతు బోనగిరి భాస్కర్

కమ్మర్‌పల్లి ,సెప్టెంబరు, 24 (ఆంధ్రజ్యోతి):కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన రైతు బోనగిరి భాస్కర్ ఉత్తమ ఆదర్శ రైతుగా అవార్డు వరించింది. అధునాతన పద్ధతులు ఉయోగిస్తూ అధిక దిగుబడి సాధిస్తున్న ఉత్తమ ఆదర్శ రైతుల ను గుర్తించి వారిని మరింత ప్రొత్సహించాలన్న ఉద్దేశంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా సాయిలో ఉత్తమ ఆదర్శ రైతులను ఎంపిక చేయడంలో భాగంగా ఉప్లూర్ గ్రామానికి చెందిన బోనగిరి భాస్కర్‌ను ఎంపిక చేశారు. కాగా బుధవారం బోధన్ పట్టణంలోని కమ్మఫంక్షన్ హాలులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఐపీఐడీఎల్‌సీవోఐ ఘట్టమనేని బాబూరావు, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ అమర్‌నాథ్‌రావు ఆధ్వర్యంలో ఉత్తమరైతులకు అవార్డును ప్రదానం చేశారు. ఇందులోభాగంగా బోనగిరి భాస్కర్ ఉత్తమరైతుగా అవార్డు అందకున్నారు. తమ గ్రామానికి చెందిన రైతు బోనగిరి భాస్కర్‌కు జిల్లా ఉత్తమ ఆదర్శ రైతుగా ఈ అవార్డు దక్కడంపట్ల పలువురు గ్రామ రైతులు, కమ్మర్‌పల్లి లయన్స్‌క్లబ్ సభ్యుడు సుంకరి విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇజ్రాయెల్‌లో మచ్చర్ల వాసుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంచర్ల గ్రామస్థులు

ఆలూర్,సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి):ఇజ్రాయెల్‌కు బతుకు దెరువు కోసం వెళ్లిన ఆలూర్ మండలంలోని మచ్చర్ల గ్రామ యువకులు స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ మధ్య జరుగుతున్న సంప్రదాయం లాగా అందరు కలిసి ఒకచోట చేరి టవాలలు వేసుకొని ఇజ్రాయెల్ లో తమ ఐక్యతను చాటారు. ఒకరి కోసం ఒకరం కష్టసుఖాల్లో నిలబడుదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పస్క సుధాకర్, ఊషన్న, భూమారెడ్డి, రాము, విజయ్, మహిపాల్, డేవిడ్, రాజు, భూమేష్, నవీన్ పాల్గొన్నారు.



వర్నిలో అన్నపూర్ణ అవతారంలో పూజలు అందుకుంటున్న దేవిమాత



కోనాపూర్ కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

వేడుకగా దేవీనవరాత్రి ఉత్సవాలు

జిల్లావ్యాప్తంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వేడుకగా సాగుతున్నాయి.మూడో రోజైన బుధవారం అమ్మవారిని గాయత్రిమాత రూపంలో అలంకరించి ఆరాధించారు. పలు చోట్ల మహిళలు కుంకుమార్చనలు,యజ్ఞాలు,హోమాలు,అన్నదాలు నిర్వహించారు.



బోధన్,ఎడపల్లిలో పూజలు అందుకుంటున్న దేవిమాత

యువర్ టేక్..



స్నేహితులతో ఘనంగా జరుపుకొనేవాళ్లం

మా సొంతూరు కరీంనగర్. ప్రస్తుతం దోమకొండ ఎక్సైజ్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నా. స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొంటున్నా. చిన్నప్పటి నుంచి బతుకమ్మ పండగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఘనంగా జరుపుకునేవాళ్లం. ఉద్యోగరీత్యా ఎక్కడ విధులు నిర్వహించినా స్థానిక మహిళలతో బతుకమ్మ ఆడుతాను.

● దీపిక, ఎక్సైజ్ ఎస్ఐ, దోమకొండ



బతుకమ్మ పండగ అంటే ఎంతో ఇష్టం

తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడటం ఇష్టంగా ఉంటుంది. మాది రామారెడ్డి. చిన్నప్పటి నుంచి కాలనీలో స్నేహితులతో కలిసి ఈ పండగను ఘనంగా జరుపుకొనేవాళ్లం. వివాహం అయ్యాక దోమకొండ మండలం లింగుపల్లిలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో నిర్వహించుకుంటున్నాం.

● కవిత, దిశ కమిటీ జిల్లా మెంబర్, దోమకొండ



తెలంగాణ సంస్కృతిని చూపే గొప్ప పండుగ..

బతుకమ్మ అంటే తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చూపే గొప్ప పండగ బతుకమ్మ.బతుకమ్మ పండగంటే చిన్నప్పటి నుంచే చాలా ఇష్టం. ఏటా అక్కలు, చెల్లెలతో కలిసి బతుకమ్మల కోసం తీరొక్క పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చేవాళ్లం. ఏటా బతుకమ్మను అదే ఉత్సాహంతో ఆడతాను.

● శోభ, మాజీ జడ్పీ చైర్మన్





రైతులతో మాట్లాడుతున్న అధికారులు

వ్యవసాయ ఉత్పత్తులపై పరిశోధన

జుక్కల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలో వివిధ గ్రామాలలో సాగు చేస్తున్న సోయా, పప్పు దినుసుల పంటలపై అధికారులు పరిశోధనలు నిర్వహించారు. మండలంలో అధికంగా సోయాబీన్ పంట సాగు చేస్తున్నందున సోయా ధాన్యాన్ని ఆయిల్ చేసే విధంగా అధికారులు పరిశీలించారు. అదేవిధంగా పెసర్లు, మినుములు పప్పుల ఉత్పత్తి చేయడానికి దాల్మిల్ ఏర్పాటు చేయడానికి గోదాములను పరిశీలించారు. మండల కేంద్రంలోని గోదాంలో యంత్రాలు ఏర్పాటు చేసి పప్పు మిల్లు, ఆయిల్ మిల్ నిర్మాణం చేయడానికి అనువైన స్థలాలను అధికారులు గుర్తించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల పప్పు మిల్ మేరకు ఏర్పాటు చేయడానికి గోదాములు పరిశీలించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సభ్యులు రాజశేఖర్, ప్రియాంక, ఏపీఎం గంగారం, సీసీలు అంజయ్య, తుకారాం రైతులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయండి



బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోచి గణేశ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు హాజరవనున్నారని తెలిపారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



జంగం బసప్పను సన్మానిస్తున్న లయన్స్ సభ్యులు

ఆదర్శరైతుకు ఘన సన్మానం

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320డి గవర్నర్ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని ఆదర్శరైతులకు ఘనసన్మానం చేశారు. కాగా బాన్సువాడ లయన్స్ క్లబ్ నుంచి ఆదర్శరైతుగా దేశాయిపేట వాసి జంగం బసప్ప ఎంపికయ్యాడు. ఈ మేరకు రైతును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స క్లబ్ అధ్యక్షుడు జంగం వెంకటరమణ , కార్యదర్శి ఖలీద్, బునేకర్ ప్రకాశ్ తదితరులున్నారు.

పోచారం ప్రాజెక్టు సందర్శనకు బ్రేక్

- ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిన పోలీసులు
- ప్రాజెక్టు వద్ద హెచ్చరిక ఫ్లెక్సీల ఏర్పాటు, పోలీసుల బందోబస్తు
- యువకుడి మృతితో అప్రమత్తమైన పోలీసులు
- పోలీసుల హెచ్చరికలను ఖాతర్ చేయకుంటే కేసులు



పొంగిపొర్లుతున్న పోచారం ప్రాజెక్టు దృశ్యం

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పోచారం ప్రాజెక్టు సందర్శన కోసం వచ్చే సందర్శకులకు, పర్యాటకులకు ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు పోలీసులు బ్రేక్ వేశారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులో నీటిస్థాయి పెరిగి కట్టపై నుంచి భారీగా అలుగు పారుతోంది. ఈ నేపథ్యంలో ఎలాంటి ప్రమాదం జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రాజెక్టు వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు సైతం ఏర్పాటుచేశారు. 15 రోజుల క్రితం వర్షాలు కొద్దిగా ముఖం పట్టడంతో ప్రాజెక్టులోకి వరద నీరు రావడం కొంత తగ్గింది. దీంతో ప్రాజెక్టు కట్టపై నుంచి అలుగు తక్కువగా పారింది. అప్పట్లో పోలీసుల ఆంక్షలు లేకపోవడంతో ప్రాజెక్టు వద్ద సందర్శకుల సందడి నెలకొంది. గత ఆదివారం ప్రాజెక్టు సందర్శన కోసం ప్రజలు భారీగా తరలివచ్చారు. అలుగు పారే స్థలంలో స్నానాలు చేస్తూ, సెల్ఫీలు దిగుతూ, ప్రాజెక్టు అందాలను తిలకిస్తూ గడిపారు. అయితే ఇటీవల స్నేహితులతో కలిసి వచ్చి ప్రమాదవశాత్తు ప్రాజెక్టు వద్ద నీటిలో పడి మెదక్‌కు చెందిన యువకుడు షేక్ మహబూబ్ (20) మృతిచెందాడు. ఈ ఘటన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు వద్దకు, ప్రాజెక్టు పరిసరాల్లోకి సందర్శకులెవ్వరిని అనుమతించడం లేదు. పర్యాటకులు సహకరించాలని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ కోరారు.

● హెచ్చరికను పట్టించుకోని నలుగురిపై కేసు

ప్రాజెక్టు వద్ద పర్యాటకులెవ్వరూ వెళ్లకూడదని పోలీసులు హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా, పట్టించుకోకుండా మంగళవారం ప్రాజెక్టు వద్దకు వెళ్లిన హైదరాబాద్‌లోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన మహమ్మద్ సైఫుల్లా ఖాన్, మహమ్మద్ సనాఉల్లా ఖాన్, మహమ్మద్ లాలు ఖాన్, మలక్ పేట్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ వదూద్‌లపైన కేసు నమోదు చేసినట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.



ప్రాజెక్టు వద్ద ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు

షార్ట్ సర్క్యూట్ వల్ల విద్యుత్ అంతరాయం

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు ఉన్న సెంట్రల్ లైటింగ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడిందని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం వరకు పునరుద్ధరణ పనులు చేయనున్నట్లు వివరించారు. యథావిధిగా సెంట్రల్ లైటింగ్‌లో విద్యుత్ సరఫరా అయ్యేలా చేస్తామని తెలియజేశారు. పనులు పూర్తయ్యే వరకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

నిందితులకు కఠినశిక్ష పడేలా చూడాలి



ఎస్సీ, ఎస్టీ పీపీని కలిసిన మాలమహానాడు నాయకులు

ఇందూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నూతనంగా నియమితులైన ఎస్సీ, ఎస్టీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్‌గౌడ్‌ను మాల మహానాడు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని కోర్టు హాల్‌లో బుధవా రం కలిసి దయాకర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కేసులలో నిందితులకు కఠిన శిక్షపడేలా చూడాలని అన్నారు. దయాకర్‌గౌడ్‌ను కలిసిన వారిలో జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గైనిగంగారాం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, మాలమహానాడు రూరల్ మండల అధ్యక్షుడు బేగరి శోభన్, కార్యదర్శి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

102 మందికి వైద్యపరీక్షలు

బీర్కూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వస్థ నారీ స్వశక్త్ అభియాన్ పరివార్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు 102 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి చికిత్సలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డా.నాగగిరీష్, సీహెచ్ఓ రవీందర్, సూపర్‌వైజర్ నర్సమ్మ, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.



బధిరుల సంఘం నాయకులతో ఎమ్మెల్యే ధన్‌పాల్

భాష రాకున్నా భావాలతోనే సంభాషణ: ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): భాష రాకున్నా భావాలతోనే సంభాషణ చేయ డం గొప్ప విషయమని నిజామా బాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. మూగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. వ్యక్తుల మధ్య సంభాషణకు భాష అవసరం, అలాంటి భాషను వినలేని, మాట్లాడలేని బధిరులకు సమాచారాన్ని అర్థమయ్యే రీతిలో అందించేందుకు ఆవిర్భవించిందే సంకేత భాషావిధానం అని అన్నారు. శరీర కదలికలు, కనుబొమ్మలను కదపడం, ముఖకదలికల ద్వారా ఎదుటి వ్యక్తితో సంభాషణ చేసే నైపుణ్యాన్ని సంకేత భాషా అందిస్తుందన్నారు. వేళ్లు, చేతి సంజ్ఞల ద్వారా మనస్సులోని భావాలను వ్యక్తపర్చడం గొప్ప విషయమన్నారు. 2018 సెప్టెంబర్ 23న ఐక్యరాజ్య సమితి మొదటిసారిగా అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవాన్ని నిర్వహించిందని అన్నారు. అనంతరం బధిరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా స్థలం, భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీడీపీవో సౌందర్య, భూపతి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజాసాంస్కృతిక పండుగ బతుకమ్మ ఉత్సవాల పోస్టర్‌ను మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ అనురాధ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అమృత్‌కుమార్, మహిళా విభాగం చైర్‌పర్సన్ జయంతికుమారి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ విశిష్టతను ప్రతిబింబిస్తుందని అన్నారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగను జరుపుకొంటామని చెప్పారు. కార్యక్రమంలో టీజీవో పదాధికారులు దేవీసింగ్, భవాణి, నాగరాజు, చంద్ర, విఘ్నేష్, సరస్వతి, విజయత, సుజాత, శ్రీలత, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్‌లో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అక్టోబర్ 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు భారత ఐక్యవిద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలోనే ఈ మహాసభలను నిర్వహించనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్స్‌ను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర మహసభల వేదికగా ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, పెద్దిసూరి, ఉపాధ్యక్షులు మహేష్, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాల అందజేత

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ క్యాడర్‌లు అయిన నర్సింగ్ ఆఫీసర్, ఫార్మసీ ఆఫీసర్, ఏఎన్ఎం పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ బుధవారం నియామక పత్రాలను అందజేశారు. స్టాఫ్‌నర్సులు, నర్సింగ్ ఆఫీసర్లు 30 మంది మంది, ఆరోగ్య కార్యకర్తలు 3, ఫార్మసీ ఆఫీసర్లు 9 మొత్తం కలిపి 42 మందికి నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావంతో ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేశ్వర్, సూపరింటెండెంట్ పద్మ, రామకృష్ణ, శ్రీకాంత్, చందన, సృజన, గంగామణి, లత, సంధ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నియామకపత్రాలతో నూతన ఉద్యోగులు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండడం కోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఎల్లారెడ్డి సీడీపీవో స్వరూప రాణి తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని కిరాణవర్తక సంఘంలో మండలంలోని అన్నీ అంగన్‌వాడీ సెంటర్లకు సంబంధించిన గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో హాజరయ్యారు. ఎల్లారెడ్డి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ మాసంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులకు చీర, సారె, పూలు,పండ్లతో సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. గర్భిణులకు, చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీడీపీవో ప్రసన్న, సూపర్‌వైజర్ హారతి, లత, ఈశ్వరి, భారతి, వినోదిని తోపాటు ఎల్లారెడ్డి మండలంలోని, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గర్భిణీలకు సీమంతం చేస్తున్న సీడీపీవో స్వరూప రాణి



బీర్కూర్ పీఎస్‌లో నూతన ఎస్సైని సన్మానిస్తున్న దృశ్యం

నూతన ఎస్ఐకి సన్మానం

బీర్కూర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజుల క్రితం బీర్కూర్‌కు నూతన ఎస్సైగా మహేందర్ వచ్చారు. ఇదిలా ఉండగా బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పోలీస్ స్టేషన్‌కు విచ్చేసి ఎస్సై ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన ఎస్సై కి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శశికాంత్, శంకర్, బస్వరాజ్, సందీప్, రఘు, ఆరీఫ్ పాల్గొన్నారు.

అన్నపూర్ణ, గాయత్రీ మాతగా దర్శనం

ఎల్లారెడ్డి, బాన్సువాడటౌన్, బీర్కూర్, నసురుల్లాబాద్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం చైతన్య యూత్ హిందూ యువ సేన ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భవాని మాల ధారులు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ అన్నప్రసాద వితరణకు దాతలుగా అర్జున్, సురేష్, ప్రకాష్ వ్యవహరించారు. కమిటీ సభ్యులు వీరిని సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సీఐని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు ప్యాలాల రాములు, సంగమేశ్వర్, పప్పు వెంకట్, రమేష్, ప్రభాకర్, శివప్రసాద్, విద్యాసాగర్, నవీన్, అర్జున్ గౌడ్, సాయి, భాను, అర్జున్, ఫణి, కిరణ్, రాహుల్, సూర్య, కపిల్, తరుణ్, సాయిరాజ్, భాస్కర్, మధు, చందు, సంజయ్, ఈశ్వర్, వినీత్, నాగబాబు, సన్నీ, నిహాళ్, తదితరులు పాల్గొన్నారు.

● బాన్సువాడ పట్టణంలోని శ్రీ విద్యా జ్ఞాన సరస్వతీ దేవీ ఆలయంలో అమ్మవారు బుధవారం గాయత్రిదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శంభురెడ్డి దంపతులు, వినోద్, మహేందర్‌రెడ్డి, అనిల్, ప్రణయ్, రాజు, శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, భక్తులు తదితరులున్నారు.

● బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మహిళా కార్పొరేషన్ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అట్లూరి రమాదేవి పర్యటించారు. స్థానికంగా మండపంలో కొలువు దీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు కమ్మ సత్యనారాయణ, రాంబాబు, రవి, శ్రీనివాస్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

● నసురుల్లాబాద్ మండలవ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మిర్జాపూర్‌లోని అమ్మవారు గాయత్రి మాత అవతారంలో దర్శనమిచ్చారు. అనంతరం అన్నదాన కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో అన్నదానం చేస్తున్న దృశ్యం



బోధన్‌లో శివాలయంలో కొలువైన అమ్మవారు



అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



తిమ్మాపూర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం



మిర్జాపూర్‌లో గాయత్రి మాత అవతారంలో దేవి

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

మోర్తాడ్, సెప్టెంబరు, 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎంపీడీవో, ఎంపీవో, హౌజింగ్ ఏఈ, గ్రామపంచాయితీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. మండలంలోని ఒక్కొక్క గ్రామం వారిగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని వాటిలో ఎన్ని గ్రౌండింగ్‌లు అయ్యాయి, ఇళ్లు ఏ దశలో ఉన్నాయి తదితర వివరాలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో వెనకంజలో ఉన్న పంచాయితీ కార్యదర్శులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఖరిని ఉపేక్షించబోమని ఇళ్ల నిర్మాణాలను స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టంచేశారు. ఇళ్ల నిర్మాణాల మంజూరు పొందిన వారందరు తక్షణమే ఇళ్ల నిర్మాణాలను చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తు క్షేత్రస్థాయిలో పక్కగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. దసరాలోపు అన్ని ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చొరవ చూపాలన్నారు. పలువురు పంచాయతీ కార్యదర్శులు సాంకేతిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా అప్పటికప్పుడే కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి రాష్ట్ర హౌజింగ్ ప్రధాన కార్యాలయం అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యలను పరిష్కరింపజేశారు. దసరా పండుగ తర్వాత తాము ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంపీవో యూసుఫ్‌కాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మా తండా రోడ్డును బాగు చేయండి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న తండావాసులు

మోపాల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంచిప్ప గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ తండా రోడ్డును బాగు చేయాలని బుధవారం ఎంపీడీవో రాములు నాయక్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు. తండా ఏర్పడి ఎన్నో సంవత్సరాలు అవుతున్నా రోడ్డు మాత్రం బాగాలేకపోవడంతో తండాలో నివసిస్తున్న ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీడీవోకు వివరించారు. తండాలో నీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రోడ్డును బాగు చేయాలని వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందించేవారు కరువయ్యారన్నారు. గర్భిణులు తండా నుంచి నిజామాబాద్ నగరానికి రావడానికి నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరారు.

జాతీయ సేవా పథకం దినోత్సవం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని నగరంలోని ఎస్ఎస్ఆర్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అంటేనే సేవా అని ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మారయ్యగౌడ్ అన్నారు. ప్రతి విద్యార్థి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.

అడిషనల్ పీపీగా సోమలింగాగౌడ్



జిల్లా న్యాయాధికారిని చేత ఆర్డర్ కాపీని అందుకున్న న్యాయవాది సోమలింగ గౌడ్

నిజామాబాద్‌లీగల్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):జిల్లాబార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఆర్.ఎస్.ఎల్‌గౌడ్ బుధవారం నిజామాబాద్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ప్రధానన్యాయాధికారి జీవీఎన్ భారతలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి, పుష్పగుచ్చం అందజేశారు. ప్రాసిక్యూటర్‌గా విధులలో ఉన్న స్వంత న్యాయవాద ప్రాక్టీస్‌ను కొనసాగిస్తూ భవిష్యత్ వైపు అడుగులు వేయాలని ఆమె సూచించారు.అనంతరం అసిస్టెంట్ సెషన్స్ న్యాయాధికారి సాయిసుధను కలిసి శాలువ,పుష్పగుచ్ఛం అందజేశారు.డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీనర్సయ్య తెలంగాణ బార్‌కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్‌రెడ్డి బార్‌అధ్యక్షుడు మామిళ్ల సాయరెడ్డి,ప్రధానకార్యదర్శి మాణిక్ రాజు,సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసి క్యూటర్ ధర్పల్లి రాజేష్వర్ ,సీనియర్ న్యాయవాదులు ఆకులరమేష్,జక్కుల వెంకటేశ్వర్,ఆశానారాయణ,గోపాల్‌రెడ్డితదితరులు శుభాకాంక్షలుతెలి యజే శారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ తరపున లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా పద కొండు ఏళ్ల న్యాయసేవలు అందించారు. మధ్యవర్తిత్వ కేంద్రం సభ్యు డిగా ఉన్నారు.జిల్లా కాంగ్రెస్‌పార్టీ లీగల్‌సెల్ కోకన్వీనర్ తనసేవలు అందించారు.

ఇందూరు:నూతనంగా నియమితులైన ఎస్సీ, ఎస్టీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్‌గౌడ్‌ను మాలమహానాడు నాయకులు మర్యాధపూర్వకంగా కలిశారు. నగరంలోని కోర్టు హాల్‌లో బుధవారం కలిసి దయాకర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గైనిగంగారాం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులలో నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని అన్నారు. దయాకర్‌గౌడ్‌ను కలిసిన వారిలో జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గైనిగంగారాం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, మాలమహానాడు రూరల్ మండల అధ్యక్షుడు బేగరి శోభన్, కార్యదర్శి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తుల పరిశీలన

ధర్పల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎంపీడీవో లక్ష్మారెడ్డి, తహసీల్దార్ శాంత ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులకు సంబంధించి ఇండ్ల స్థలం లేని 241 మంది జాబితాను సిద్ధం చేశారు. ఈ జాబితాకు అనుగుణంగా గ్రామంలోగల నిరుపేదల దరఖాస్తులను పరిశీలించారు. మండల కేంద్రంలో 48 డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించారు. వీటిని నిరుపేదలకు అందజేయనున్నారు. 241 మంది జాబితాను పరిశీలించి 48 మందిని ఎంపిక చేసి తుది జాబితాను కలెక్టర్‌కు పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఎలాంటి ప్రలోభాలాకు తావులేకుండా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. తుది జాబితాను త్వరలోనే సిద్ధం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

చెక్కుల పంపిణీ

సిరికొండ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):మండలానికి చెందిన పలువురు వ్యక్తులు అనారోగ్యానికి గురైన వారికి ఆర్థిక సహాయాన్ని అందించే చెక్కులను బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాలావత్ మహేందర్ బాధిత కుటుంబాలకు అందజేశారు. మండలానికి చెందిన తూంపల్లి నర్సయ్య, గుర్రాల మహిపాల్, రమ్యశ్రీ, వర్షిణి కుటుంబ సభ్యులకు చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు సుమన్, తదితరులు పాల్గొన్నారు

బీసీ రిజర్వేషన్‌కు బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకం



లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

మోపాల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్‌ను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మండిపడ్డారు. బుధవారం నగరంలోని 1వ డివిజన్ ఖానాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్‌ను ఆమోదించి కేంద్రానికి పంపితే బీఆర్ఎస్ ఏ విధంగానూ స్పందించకపోవడం, బీజేపీ బిల్లు పాస్ అవడానికి కృషి చేయడం లేదన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక రెండు పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని పేర్కొన్నారు. కేసీఆర్ సంపాదించిన ఆస్తి కోసం కొడుకు, కూతురు గొడవలు పడుతున్నారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరగలేదని కేవలం ఆస్తులను మాత్రమే సంపాదించుకున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతిపై సీబీఐకి అప్పగించడం జరిగిందని, కేసీఆర్ అవినీతిని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అర్వింద్‌లు అన్నవారి ఇప్పుడు సీబీఐకి అప్పగించినప్పటికీ స్పందించకపోవడం మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఫోరం అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు బాగారెడ్డి, బోజన్న, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల శ్రీను, పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ శ్రీధర్, కొరవ గంగాధర్, రాజేంద్రప్రసాద్, మోహన్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్స్‌లో ప్రతిభ



అభినందిస్తున్న సూపరింటెండెంట్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జాతీయ చర్మవ్యాధుల క్విజ్‌లో జిలాకు చెందిన వైద్య విద్యార్థులు ప్రతిభను చాటారు. సెప్టెంబర్ 20న సూరత్‌లో నిర్వహించిన మిడ్ డెర్మఖాన్ 2025 డెర్మటాలజీ క్విజ్ పోటీలలో వైద్య విద్యార్థులు సూర్య, సుశాంత్‌కుమార్ జాతీయస్థాయిలో 2వ స్థానాన్ని సాధించారు. క్విజ్‌కు సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షలు ఆగస్టు నెలలో ఆన్‌లైన్‌లో నిర్వహించగా దేశవ్యాప్తంగా వందకు పైగా బృందాలు పాల్గొన్నాయి. వాటిలో నుంచి ఐదు బృందాలు మాత్రమే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవగా.. నిజామాబాద్ మెడికల్ కాలేజీ విద్యార్థులు రెండవ స్థానాన్ని దక్కించుకున్నారు. వారిని సూపరింటెండెంట్ శ్రీనివాస్ అభినందించారు.

అత్యవసర ప్రసవ కేసు విజయవంతం



రోగితో ఆసుపత్రి వైద్యులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అత్యవసర ప్రసవ కేసును డాక్టర్లు విజయవంతం చేశారు. కోటగిరికి చెందిన సిమ్రాన్ ప్రసవ వేదనతో తక్కువ ప్లేట్‌లెస్ కలిసి మంగళవారం ఉదయం జిల్లా ఆసుపత్రిలో చేరింది. వైద్య బృందం సమయానికి చికిత్స అందించడంతో సిమ్రాన్ పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ చికిత్సలో హౌజ్ సర్జన్ డాక్టర్ హేమంత్ రోగికి ప్లేట్‌లెస్ తక్కువగా ఉండటంతో సరైన సమయంలో రక్తదానం చేసి తల్లిప్రాణాలను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషించాడు. ఈ చికిత్సలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ హారిక, డాక్టర్ అశ్విత, డాక్టర్ రమ్య, డాక్టర్ రష్మితలు పాల్గొన్నారు.

రెవెన్యూ అసోసియేషన్ ఎన్నికలు



అధ్యక్ష్య కార్యదర్శులను సన్మానిస్తున్న ప్రతినిధులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మూడోసారి అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. నగరంలోని రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు అధికారిగా రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ సభ్యుల నిరంజన్‌రావు వ్యవహరించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పి.ప్రశాంత్‌కుమార్, కోశాధికారిగా విజయ్‌కాంత్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా పి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ప్రభు, శశిభూషణ్, శైలజా, వినయ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వసంత్‌రావు, భరద్వాజ్, జాయింట్ సెక్రెటరీగా రాజేశ్వర్,శివ,రాము,శ్రావణ్‌కుమార్, గంగరాజం, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీగా విజయరామరాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్లుగా దత్త్రాద్రి, శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, రెవెన్యూ ఉద్యోగులు, ఎంఆర్‌వోలు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులూపించారు. నగరంలోని తిలక్‌గార్డెన్, మున్సిపల్ కాంప్లెక్స్ పరిధిలో ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేస్తున్న ఆక్రమణలను బుధవారం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. మంగళవారం జిల్లా సమీకృత నూతన కలెక్టరేట్‌లో జరిగిన దిశ సమావేశంలో తిలక్‌గార్డెన్ కాంప్లెక్స్ పరిధిలో ఆక్రమణలు తొలగించాలని దిశ కమిటీ సభ్యుల సూచన మేరకు ఆక్రమణలను తీసేశారు. ఫుట్‌పాత్‌లపై ఇష్టానుసారంగా ఏర్పాటుచేసిన వ్యాపార సముదాయాల ఫ్లెక్సీలను తొలగించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ హెచ్చరించారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):నగరంలోని సుందరయ్యకాలనీలోని సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నగర కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. 17 ఏళ్లుగా అక్కడి ప్రజల సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అలాగే మిగిలిపోతున్నాయని పేర్కొన్నారు. ఆమె వెంట సీపీఎం నాయకులు షైమద్, శంకర్, నర్సమ్మ, రహీమ్, వరలక్ష్మి, గంగాధర్, అశోక్, తదితరులు ఉన్నారు.

శభాష్ పోలీస్!

(5వ పేజీ తరువాయి)

ఆర్థిక మోసాలకు కట్టడి చర్యలు

నకిలీ డిపాజిట్ కేసులో కూడా పోలీసులు ఆర్థిక మోసాలపై ప్రత్యేక దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి ముఠాలు సాధారణ ప్రజలను టార్గెట్ చేస్తాయని పోలీసులు వివరించారు. అధిక వడ్డీ ఇస్తామని నమ్మించి పెట్టుబడులు స్వీకరించి, ఆ తర్వాత ఆ డబ్బుతో మాయమవ్వడం ప్రధాన పద్ధతిగా వాడుతున్నారని తెలిసింది. ఈ కేసులో మరికొంతమంది నిందితులు ఉన్నారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. వారిని పట్టుకునేందుకు అన్వేషణ కొనసాగుతోంది. ఈ మోసగాళ్ల వలలో పడిన వారికి న్యాయం జరగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

పోలీసుల కఠిన చర్యలకు ప్రజల ప్రశంసలు

మొత్తానికి నిజామాబాద్ పోలీసులు రెండు కీలక కేసుల్లో విజయం సాధించారు. బంగారం అక్రమ రవాణా కేసుతో పాటు, నకిలీ డిపాజిట్ ముఠా అరెస్టు కేసులు పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారాయి. ఇటువంటి చర్యలు ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని పెంచుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టవద్దని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసుల ఈ జాగ్రత చర్యలతో నిజామాబాద్‌లో నేరాలపై నియంత్రణ మరింత బలపడనుంది.

సంస్కార భారతి బతుకమ్మ పోటీలు



బహుమతులు అందుకుంటున్న మహిళలు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మహిళలు జరుపుకునే బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని సంస్కార భారతి ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ పోటీలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వాసవికన్యకపరమేశ్వరి దేవాలయంలో జరిగిన వేడుకల్లో ఆకట్టుకునే విధంగా పేర్చిన బతుకమ్మకు ప్రథమ, ద్వితీయ బహుమతులను వాసవికన్యకపరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, సంస్కార భారతి మాతృశ్రీ కన్వీనర్ సముద్రాల మాధురి అందజేశారు. అంతకుముందు మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వాసవికన్యకపరమేశ్వరి ఆలయ కోశాధికారి శేఖర్, సంస్కార భారతి మాతృశ్రీ ప్రతినిధులు వరలక్ష్మి, శ్రీలత, శంకర్, రమణచారి, కందకుర్తి ఆనంద్, పవన్‌కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, బున్ని, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రైతులు సమాజానికి చేసే సేవలను గుర్తించాలి

- రైతు దేశానికి ఆహారాన్ని అందించే గొప్పవ్యక్తి
- లయన్స్ ఇంటర్నేషనల్ చైర్మన్ గట్టమనేని బాబురావు



రైతులను సన్మానిస్తున్న దృశ్యం

బోధన్,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): రైతులు సమాజానికి చేసే సేవలను గుర్తించాలని, వారు చేసే సేవ ఎనలేనిదని లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, చైర్మన్ గట్టమనేని బాబురావు అన్నారు. బుధవారం బోధన్ పట్టణ శివారులోని కమ్మ సంఘం భవనంలో లయన్స్ డిస్ట్రిక్ 320డీ ద్వారా రైతు సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లేకపోతే ఏ వ్యాపారం నడవదని, అందరు ఆహారం కొరకు రైతు మీదనే ఆధారపడాలని, రైతు తన ఇంటి కోసమే సంపదన మీద వ్యామోహం పెంచుకోకుండా దేశానికి ఆహారాన్ని ఉత్పత్తి చేసే ఉద్యోగం చేస్తున్నారని వారు చేసే సేవ చాలా గొప్పదని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో 109మంది రైతులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం ముఖ్య నాయకులు, జిల్లా అధ్యక్షులు పల్లెంపాటి శివన్నారాయణ, లయన్స్ ప్రతినిధులు లయన్స్ బసవేశ్వర్ రావు, డిస్ట్రిక్ 320డీ గవర్నర్ లయన్ అమర్‌నాథ్ రావు, డాక్టర్ సీహెచ్ దామోదర రాజు, లయన్స్ చక్రవర్తి, లయన్స్ కొయ్యడ శ్రీనివాస్ రావులతో లయన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అడక్వాసి మహాగర్జన కరపత్రాల ఆవిష్కరణ

- అక్టోబర్ 11 చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



కరపత్రాలను ప్రదర్శిస్తున్న ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో అడక్వాసిపై మహాగర్జన అక్టోబర్ 11న నిర్వహిస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ జేఏసీ కన్వీనర్ కేశపురం రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ హాల్‌లో బుధవారం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ సన్నాహక సమావేశం, రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఛలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాసంఘాల విద్యార్థి సంఘాల సహకారంతో జీవో నంబర్ 2లోని అడక్వాసిని రద్దు చేసేవరకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులు ఐక్యంగా ఆత్మగౌరవ పోరాటం చేయాలని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ బద్ధంగా కల్పించిన ప్రమోషన్‌లలో రిజర్వేషన్ ఫలాలను ఎవరు అడ్డుకున్నా ఊరుకునేది లేదని హెచ్చరించారు. అక్టోబర్ 11న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో అడక్వాసి పై ఆత్మగౌరవ పోరాట మహాగర్జనకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేలాదిగా తరలిరావాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు నీలిరంగు చీరలు ధరించాలని, పురుష ఉద్యోగ ఉపాధ్యాయులు నీలిరంగు చొక్కాలతో రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జేఏసీ కన్వీనర్ రవీందర్ మాట్లాడుతూ అడక్వాసి వలన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ప్రమోషన్‌లలో తీవ్ర నష్టం జరుగుతుంద న్నారు. పీఆర్‌టీయూ తెలంగాణ పక్షాన కార్యక్రమానికి మద్దతు అందిస్తామని తెలిపారు. జేఏసీ కోకన్వీనర్‌లు రమణచారి, మల్లి కార్జున్‌లు మాట్లాడుతూ అడక్వాసి అనే పదాన్ని అడ్డుపెట్టి జీవో నంబరు 2లోని 4ఏ ద్వారా ఓపెన్ మెరిట్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీలను రిజర్వేషన్ లోకి బదిలీ చేస్తూ ప్రమోక్షన్‌లలో నష్టం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు గంగాధర్, బాబు,అశోక్, గంగాధర్, వినోద్‌కుమార్, సాయినాథ్, ఆనంద్, విజయ్ కుమార్, నర్సింగ్‌రావు, గంగాధర్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యేభూపతిరెడ్డి

మోపాల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):మండలంలోని నర్సింగ్‌పల్లి, కులాస్‌పూర్, బోర్గాం(పి) గ్రామాలలో బాధిత కుటుంబాలను బుధవారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించారు. మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో ఇటీవల ఆర్ఎంపీ డాక్టర్ గంగాధర్ మరణించాడు. కులాస్‌పూర్‌లో మాజీ ఎంపీటీసీ సాయన్న భార్య, బోర్గాం(పి)లో యాదయ్య మరణించాడు. వారి కుటుంబాలను ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించి ఓదార్చారు. మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

అన్ని కులాల్లోని పేదలు ఐక్యం కావాలి

బోధన్,సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి): పెట్టుబడిదారి వ్యవస్థ నిర్మూలన ద్వారానే కులాల నిర్మూలన జరుగుతుందని ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ అన్నారు. వర్గ పోరాటాల ద్వారా అన్ని కులాల్లోని పేదలందరు ఐక్యం కావాలన్నారు. కుల నిర్మూలన అనే గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రతిపాదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందన్నారు. బోధన్ పట్టణంలో బుధవారం కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు ఈర్షద్, సీతారాం, లాలయ్య, బీపాషా బేగం, అమ్జద్, ఇంద్ర, సంధ్యలతో వివిధ ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):ఆశావర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఆశావర్కర్లకు పనిభారం తగ్గించాలని, ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని, క్వాలిటీ ట్యాబ్ ఇచ్చి నెట్ బ్యాలెన్స్ వేయాలని అన్నారు. నెలకు పది మంది టీబీ, క్షయ వ్యాధిగ్రస్తుల పేర్లను, గర్భిణీ స్త్రీల పేర్లను నమోదు చేయాలని టార్గెట్‌గా ఇస్తున్నారని టార్గెట్ పూర్తి చేయకపోతే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈధర్నాలోసుకన్య, రేణుక,సబితా, దివ్యభాగ్య పాల్గొన్నారు.

వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలి



నివాళులర్పిస్తున్న ఆర్.నర్సయ్య

సిరికొండ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యనే సమాజ వికాసానికి మూలం అని విద్యతో విముక్తి సమాజ శక్తి అనే ధ్యేయంగా అందరికి విద్య అందించాలని సత్యశోధక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.నర్సయ్య పిలుపునిచ్చారు. సిరికొండలో బుధవారం నాడు సావిత్రిబాయి, మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి వివక్షతను ప్రశ్నిస్తూ సమానత్వం కోసం జీవితాంతం ప్రజలను చైతన్యపరుస్తూ సమాజ హితమే లక్ష్యంగా స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ఆశయ సాధనకు పాటుపడదామని నర్సయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. పూలే స్ఫూర్తితో వివక్షత లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. మత, కుల, లింగ వివక్షత ఆర్థిక అసమానతల పరిష్కారం విద్యతోనే సాధ్యమవుతుందని పూలే చూపించిన మార్గం నేటి సమాజాన్ని ఆలోచింపజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

దేవి : దె కాల్ హిమ్ ఓజి (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

విజయ్ : మిరాయి (11.15, 2.15, 6.15, 9.15)

నటరాజ్ : జాలీఎల్ఎల్‌బి-3 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)

లలితామహల్: దె కాల్ హిమ్ ఓజి (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : దె కాల్ హిమ్ ఓజి (తెలుగు) (9.20, 12.30, 3.40, 6.50, 10.00)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : దె కాల్ హిమ్ ఓజి (తెలుగు) (9.20, 12.30, 3.40, 6.50, 10.00)

స్క్రీన్-2 : దె కాల్ హిమ్ ఓజి (తెలుగు) (9.40, 12.50, 4.00, 7.10, 10.20)

స్క్రీన్-3 : దె కాల్ హిమ్ ఓజి (తెలుగు) (10.00, 1.10, 4.20, 7.30, 10.40)

స్క్రీన్-4 : దె కాల్ హిమ్ ఓజి (తెలుగు) (10.20, 1.30, 4.40, 7.50, 11.00)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,19,300	రూ.1,01,100	రూ.1425

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ. 280
పెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ. 285

